క్లుప్తంగా

మధ్యాహ్న భోజనం పరిశీలన



భోజనాన్ని పరిశీలిస్తున్న గంగాధర్

కారేపల్లి: కారేపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో మధ్యాహ్న భోజనాన్ని మండల స్పెషలాఫీసర్ జి.గంగాధర్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజన వడ్డన జరగాలని, ఎప్పటికప్పుడు హెచ్‌ఎంలు పర్యవేక్షించాలన్నారు. ఎంఈఓ జయరాజు, ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ ఉన్నారు.

సర్వే డేటా ఎంట్రీ..



ఆపరేటర్లకు సూచనలిస్తున్న జైపాల్

వైరా: వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీని మంగళవారం మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ పరిశీలించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లు పకడ్బందీగా ఎంట్రీ చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చింతల వేణు, వార్డు అధికారులు ఎన్యూమరేటర్లు పాల్గొన్నారు.

మాస్టిన్ సంఘం కమిటీ ఎన్నిక



నినాదాలు చేస్తున్న సంఘం బాధ్యులు

వైరారూరల్: మండలంలోని తాటిపూడి గ్రామంలో ఖమ్మం జిల్లా మాస్టిన్ కుల సంఘం జిల్లా కమిటీని మంగళవారం సంఘం జాతీయ అధ్యక్షుడు నాగేళ్ల బాబురావు సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నాగేళ్ల ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా దర్శనం సతీష్, ప్రధాన కార్యదర్శిగా మన్నెం సత్యానందం, సహాయ కార్యదర్శిగా మన్నెం శ్రీను, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బద్దుల చిన్న అచ్చయ్య, కార్యవర్గ సభ్యులుగా మన్నెం శేఖర్, దర్శనం ప్రభాకర్, నాగేళ్ల రమేష్, దర్శనం కిషోర్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జోషి, దర్శనం రాములు, సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేళ్ల రాజు, ఉపాధ్యక్షుడు నాగేళ్ల ప్రసాద్, నాగేళ్ల ముత్తయ్య, నాగేళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి

మధిర: సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఎయిడ్స్‌పై ప్రతీ ఒక్కరు అవగాహన ఉండాలని సీనియర్ కళాకారులు, తెలంగాణ నాటక, సంగీత అకాడమి చైర్‌పర్సన్ అలేఖ్య పుంజాల, సురభి నాటక నిపుణులు డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజులు పిలుపునిచ్చారు. మంగళవారం మధిర పట్టణంలో స్థానిక వర్తకసంఘం కల్యాణ మండపంలో ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఐవీ ఎయిడ్స్‌పై 'స్టాఫ్ ఎయిడ్స్ టాక్ ఎయిడ్స్' బులెటీన్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో లంకా కొండయ్య, సూరంశెట్టి కిషోర్, దారా బాలరాజు, అద్దంకి రవి, మొండెం లలిత, యన్నం కోటేశ్వరరావు, కర్నాటి రామారావు, వెంకటేశ్వర్లు, వంశీ, సంగయ్య ఉన్నారు.

'ప్రతిపక్ష నేతలే లక్ష్యంగా దాడులు'

ఎర్రుపాలెం: ప్రతిపక్ష నేతలను లక్ష్యంగా చేసుకొని దాడులు నిర్వహించే ఈడీ, సీబీఐలు ఆదానీపై వచ్చిన ఆరోపణలను పట్టించుకోకుండా ఏం చేస్తున్నారని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని రింగ్ సెంటర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను పార్టీ నాయకులు దహనం చేశారు. పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్, నాయకులు గామాసు జోగయ్య, సగుర్తి సంజీవరావు, షేక్ లాల, శ్రీనివాసరావు, నాగులవంచ వెంకట్రామయ్య, నాగుల్ మీరా, దుదిగం బసవయ్య, కరీం, సుబ్బారెడ్డి, సుభాని, నక్కా పుల్లారావు, తదితరులున్నారు.

విద్యార్థులకు గైడ్ల పంపిణీ

సత్తుపల్లి(కల్లూరు): కల్లూరు బాలికల పాఠశాలలో పదో తరగతి విద్యార్థినులకు తోపుడు బండి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆల్‌ఇన్‌వన్ గైడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకురాలు దయాల ఉషా షాదిక్ మాట్లాడుతూ... పాఠశాలకు ప్యూరీఫైడ్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. రాజమండ్రి డీఎం హెచ్‌ఓ దయాల ఆషా, శ్యామల, కిషోర్ దత్త్, అఫ్రోజ్, పీఈటీ పి.వీరరాఘవయ్య, హెచ్‌ఎం పద్మ, రామారావు పాల్గొన్నారు.

కేంద్రాలు ఫుల్.. | కొనుగోళ్లు నిల్..!

- ఇంకా కొనుగోలు కేంద్రాలకు చేరని ధాన్యం
- ప్రభుత్వ కేంద్రాలపై రైతుల నిరాసక్తత
- కొన్నిచోట్ల కోతలు జరుగుతుండడం ఇంకో కారణం



బోనకల్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న అధికారులు (ఫైల్)

బోనకల్: మండలంలో కొనుగోలు కేంద్రాలు ఫుల్‌గా ఉన్నా ధాన్యం కొనుగోళ్లు మాత్రం నిల్‌గా ఉంటున్నాయి. కొనుగోలు కేంద్రాలు ప్రారంభమై నెల రోజులు దాటినా ఇంత వరకు ధాన్యం కేంద్రాలకు రాకపోవడం విస్మయానికి గురి చేస్తుంది. మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో 5, సొసైటీల ఆధ్వర్యంలో 6 కేంద్రాలను ప్రారంభించారు. సన్నరకం వడ్లను రూ. 2,320, దొడ్డురకం రూ.2300లు ఇచ్చేటట్లు ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించింది. సన్న వడ్లరకానికి ప్రభుత్వం 500 బోనస్ ప్రకటించినా ధాన్యంను కొనుగోలు కేంద్రాలకు తీసుకురాకుండా ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించడానికే రైతులు మొగ్గుచూపుతున్నారు. వరి కోతలు పూర్తి కాకముందే కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడంతో కొనుగోళ్లు జరిగే పరిస్థితి ఇప్పట్లో కనిపించడం లేదు. కొందరి రైతుల పంట ముందు వచ్చినా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే సకాలంలో డబ్బులు రావన్న భావనలో ఉన్నారు. దీనికి తోడు తేమశాతం పేరుతో కొర్రీలు పెడతారని ధాన్యం తీసుకు రావడం లేదు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు పొరుగు రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా నియంత్రించేందుకు గానూ బోనకల్, చొప్పకట్లపాలెం గ్రామాలలో బోర్డర్ చెక్‌పోస్టులను ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకపోవడంతో అవి అలంకారప్రాయంగా మారాయి. అధికారులు కొనుగోలు కేంద్రాల వద్ద కూర్చోని వెళ్తున్నారే తప్ప ఎలాంటి పని ఉండటం లేదు.

వరి ఇంకా కోతకు రాలేదు..



5 ఎకరాల్లో వరిని సాగు చేశాను. వరి కోతకు రాలేదు. కొనుగోలు కేంద్రాలల్లో గతంలో తాను అమ్మిన వడ్లకు సకాలం డబ్బులు రాలేదు. అందుకని ఈ సారి కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకొచ్చే ఆలోచన లేదు.

– బొమ్మినేని శ్రీనివాసరావు, రైతు, రాయనపేట

దళారులను నమ్మి మోసపోవద్దు



దళారులను నమ్మి మోసపోవద్దు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకు రావాలి. గిట్టుబాటు ధరలతో పాటు బోనస్‌ను ప్రభుత్వం కల్పిస్తున్నందున రైతులు సద్వినియోగం చేసుకోవాలి.

– పద్మలత, ఐకేపీ ఏపీఎం

జీరోటిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న సాగు



మొక్కజొన్నను పరిశీలిస్తున్న ఏడీఏ విజయ్‌చంద్ర

మధిర(చింతకాని): మొక్కజొన్న సాగును జీరో టిల్లేజ్ పద్ధతిలో చేపట్టాలని మధిర ఏడీఏ విజయ్‌చంద్ర రైతులకు సూచించారు. మండల పరిధిలోని రాఘవాపురం గ్రామంలో జీరో టిల్లేజ్ పద్ధతిలో చేపట్టిన మొక్కజొన్న సాగును మంగళవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ... వరి పంట కోతలు కోసిన తర్వాత జీరో టిల్లేజ్ పద్ధతిలో మొక్కజొన్న పంటను సాగుచేస్తే వరిలో వచ్చే జింకు ధాతు లోపాన్ని, పలు రకాల పోషకాల లోపాన్ని నివారించటం జరుగుతుందని తెలిపారు. అలాగే పెట్టుబడి ఖర్చులతో పాటు నీటి అవసరం కూడా చాలా తక్కువగా ఉంటుందన్నారు. జీరోటిల్లేజ్ పద్ధతిలో కలుపు నివారణ ముఖ్యమైందని, తగిన సమయంలో కలుపు నివారించుకుంటే అధిక దిగుబడిని పొందవచ్చనన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ మానస, వ్యవసాయ విస్తర్ణాధికారి అయేషా ఫాతిమా, దొబ్బల నర్సింహారావు, కొల్లి గోవిందరావు, అబ్బూరి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

29న గణిత ప్రతిభా పాటవ పరీక్ష

మధిర: జిల్లా గణిత ఫోరం (టీఎంఎఫ్) ఆధ్వర్యంలో ప్రభుత్వ, గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఈనెల 29న నిర్వహించే గణిత ప్రతిభాపాటవ పరీక్షను విజయవంతం చేయాలని టాలెంట్ టెస్ట్ మండల కన్వీనర్ పోలె సుధాకర్ కోరారు. మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల పదో తరగతి విద్యార్థుల్లో మీడియంకు ముగ్గురు చొప్పున ఎంపిక చేసి మధిర టీవీఎం ఉన్నత పాఠశాలకు హాజరయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం మండల టీఎంఎఫ్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బూసా కోటేశ్వరరావు, అధ్యక్షుడిగా ఊట్ల శంకర్ రావు, జనరల్ సెక్రటరీగా షేక్ చాంద్ పాషా, కార్యదర్శిగా అహ్మద్ ఖాన్, మహిళా కార్యదర్శిగా జ్యోతి, జిల్లా కౌన్సిలర్‌గా ప్రమీల ఎన్నికయ్యారు.
కొణిజర్ల: టీఎంఎఫ్ ఆధ్వర్యంలో గణితంలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ షేక్ ఖాదర్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫోరం మండల అధ్యక్ష కార్యదర్శులు ప్రసాద్, సరిత పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

ఏన్కూరు: మండల పరిధిలోని జన్నారం సబ్ స్టేషన్ పరిధిలో బ్రేకర్స్, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తుండటంతో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఉమకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. జన్నారం, నూకలంపాడు, శ్రీరామగిరి, ఆరికాయలపాడు, లచ్చగూడెం, కోనాయిపాలెం గ్రామాలకు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు విద్యుత్ నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు.

కమ్యూనిస్టు పార్టీలను కాపాడుకోవాలి



సభ్యత్వాలు అందజేస్తున్న పోటు ప్రసాద్

బోనకల్: పేదలు కమ్యూనిస్టు పార్టీలను కాపాడుకోవడం ద్వారానే వారి సమస్యలు పరిష్కారమవుతాయని సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అన్నారు. మండలంలోని మోటమర్రి గ్రామంలో మంగళవారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలో నెలకొన్న అసమానతలను రూపుమాపేందుకు ఎర్రజెండా అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు తాటి వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు, మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఆకేన పవన్, బుర్రి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సన్మానం

ఎర్రుపాలెం: మండలంలోని గట్లగౌరారం పంచాయతీలోని నర్సరీలో వన సేవకురాలు బండ్ల రాణి దంపతులను మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యదర్శి మురళి, ఫీల్డ్ అసిస్టెంట్ మార్తమ్మ, ఆశా వర్కర్ వీరమ్మ, ఉపాధ్యాయులు ఝాన్సీ, నాగేశ్వరరావు, గంగాధర్‌రావు, వర ప్రసాద్, కృష్ణ ఉన్నారు.

సీపీఎంను బలోపేతం చేయాలి

పెనుబల్లి: సీపీఎంను గ్రామస్థాయి నుంచే బలోపేతం చేసేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. పార్టీ మండల మహాసభలు మంగళవారం వియంబంజర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యకర్తలు గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ సత్తుపల్లి డివిజన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కుర్నవల్లికి చెందిన శీలం సత్యనారాయణ రెడ్డిని సత్తుపల్లి డివిజన్ నూతన కార్యదర్శిగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్‌రావు, మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, మాదినేని రమేష్, గాయం తిరుపతిరావు పాల్గొన్నారు.

చట్టాలు ఉన్నా మహిళలపై ఆగని హింస

కారేపల్లి: దేశంలో మహిళల పరిరక్షణకు చట్టాలు ఉన్నా పాలకుల అలసత్వం కారణంగా రోజురోజుకు మహిళలపై హింస ఆగటం లేదని, చట్టాలను పటిష్ఠంగా అమలు చేయటంలో పాలకులు, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు మెరుగు రమణ అన్నారు. మంగళవారం కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థినులతో 'హింస వ్యతిరేక దినోత్సవం' సందర్భంగా ఐద్వా మండల అధ్యక్షురాలు కె.ఉమావతి అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు చైతన్యం కావాలని, చైతన్యంతోనే సమాజంలో మార్పు వస్తుందన్నారు. ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి, అధ్యాపకులు రాజ్యలక్ష్మి, కవిత, ఐద్వా నాయకురాళ్లు స్వరూప, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

నాయకుల ముందస్తు అరెస్ట్



తల్లాడ: పోలీస్‌స్టేషన్‌లో నాయకులు

కల్లూరురూరల్: లగచర్ల వెళ్తున్న మండల లంబాడీ హక్కుల పరిరక్షణ సంఘం నాయకులను మంగళవారం స్థానిక పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు. సంఘం అధ్యక్షుడు బాణోతు నందు నాయక్, రామారావు నాయక్, రామకృష్ణ అరెస్టయిన వారిలో ఉన్నారు.
తల్లాడ: మండలకేంద్రంలో లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు ధర్మసోత్ దశరథ్ నాయక్, మండల అధ్యక్షులు భూక్యా రవి నాయక్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు.

నలుగురిపై కేసు

బోనకల్: మండలంలోని రావినూతల గ్రామంలో దారి విషయంలో నెలకొన్న ఘర్షణలో మంగళవారం నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మధుబాబు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జొన్నలగడ్డ గోవింద్ ఇంటి వద్ద దారికి సంబంధించి కొంత కాలంగా వివాదం నడుస్తోంది. ఈ మేరకు గార్లపాటి వెంకటేశ్వర్లు, వెంకాయమ్మ, నాగరాజు, కోటేశ్వరరావులు గోవింద్ ఇంటికి వెళ్లి అక్కడ ఉన్న గోడను కూలగొట్టి ఘర్షణకు దిగారు. గోవింద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

సెమీ క్రిస్మస్ వేడుకలు



కేక్ కట్ చేసి ప్రార్థనలు చేస్తున్న దయానంద్, నాయకులు

పెనుబల్లి: మండల పరిధిలోని టేకులపల్లి చర్చిలో సెమీక్రిస్మస్ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్ హాజరై కేక్‌కట్ చేసి ప్రార్థనలు నిర్వహించారు. కీసర శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ దోమా ఆనంద్‌బాబు, సోమరాజు సీతారామారావు, బి.కోటేశ్వరరావు, గాయం నాగరాజు పాల్గొన్నారు.

సత్తుపల్లిని మరింత అభివృద్ధి చేస్తాం..

- ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి



సత్తుపల్లి: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి: రాష్ట్ర ప్రభుత్వం సత్తుపల్లి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు నిధుల కేటాయిస్తుందని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. మండలంలోని గౌరిగూడెం పంచాయతీ భవనం నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన దోమ ఆనంద్ బాబు, మందపాటి ముత్తారెడ్డి, నర్సింహారావు, చెన్నారావు, వనమారెడ్డి నాగిరెడ్డి పాల్గొన్నారు.
కల్లూరురూరల్: కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలోనే గ్రామాలాభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే రాగమయి పేర్కొన్నారు. మండలంలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో రూ.1.50 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కల్లూరు ఆర్డీఓ రాజేంద్రగౌడ్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్, పీఆర్‌డీఈ రాంబాబు, సీడీపీఓ నిర్మల జ్యోతి, ఈజీఎస్ ఏపీఎం హేమమాలిని, నాయకులు పసుమర్తి చందర్‌రావు, అర్జున్‌రావు, రాము,రంగారావు పాల్గొన్నారు.
తల్లాడ: మండలంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మండలంలోని నారయ్య బంజరలో ఉపాధి హామి పథకం నిధుల ద్వారా రూ.3.50 లక్షలతో నిర్మించిన పశువుల షెడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం మల్సూర్‌తండాలో అయ్యప్ప ఇరుముడి కార్యక్రమంలో పాల్గొనగా భక్తులు ఆమెను సన్మానించారు. మండలంలో 9 క్యాటిల్ షెడ్స్, 27 నర్సరీలు, 1 నాడెపు కంపోస్టులు, గల్లీ కంట్రోల్ వర్కులు, డ్రిఫ్ హార్టీకల్చర్ 3 ఎకరాల్లో, చెక్ డ్యామ్ 1, పార్మ్ పాండ్స్ 5, రూఫ్ టాప్స్‌న్, ఎంఎస్ ఫిట్స్ 10, జీపీ బిల్డింగ్ 1, అజోలా కన్‌స్ట్రక్షన్స్ 20, పౌల్ట్రీ షెడ్ 1 నిర్మించనున్నట్లు వివరించారు. ఆర్‌డీఓ రాజేందర్, ఇన్‌చార్జ్ తహసీల్దార్ వనజ, ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ శ్రీదేవి, ఏపీఓ కోటయ్య, పెనుబల్లి ఏఎంసీ చైర్మన్ నీరజ ప్రభాకర్, నాయకులు కాపా సుధాకర్, రఘుపతిరెడ్డి, శ్రీను, వీరారెడ్డి, జనార్ధన్‌రెడ్డి, వడ్డే రామారావు, పోట్రు శరత్, మహబు పాల్గొన్నారు.
పెనుబల్లి : మండలపరిధిలోని మండాలపాడులో ఉపాధి హామీ నిధులతో మంజూరైన పశువుల షెడ్‌ను ఎమ్మెల్యే రాగమయి ప్రారంభించారు. ఏఎంసీ చైర్మన్ నీరజా దేవి, నాయకులు వైస్‌చైర్మన్ రాజబోయిన కోటేశ్వరరావు, చీకటి రామారావు, వెంకటేశ్వరరావు, కిషోర్, నవజీవన్ ఉన్నారు.

డిసెంబర్‌9 నాటికి రుణమాఫీ చేస్తాం

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్



కొణిజర్ల: పల్లె దవాఖానాను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, డీఎంహెచ్‌ఓ

కొణిజర్ల: రాష్ట్రంలో వివిధ కారణాలతో రుణమాఫీ కాని రైతులకు డిసెంబర్ 9న సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా రుణమాఫీ చేసి తీరుతామని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ స్పష్టం చేశారు. మంగళవారం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రారంభించారు. తనికెళ్లలో పల్లె దవాఖానాను డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళావతీ బాయితో కలిసి ప్రారంభించారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. అనంతరం కొణిజర్ల ఎన్ఎస్‌పీ కాల్వ సమీపంలో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, సూరంపల్లి రామారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వడ్డె నారాయణరావు, ఆత్మ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, పీఆర్‌డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ కిషోర్, తహసీల్దార్ తఫజల్ హుస్సేన్, ఎంపీడీఓ రోజారాణి, ఏఓ బాలాజీ, వైద్యాధికారి రాధాకృష్ణ, సీఐ సాగర్, నాయకులు రవి, గుండ్ల కోటేశ్వరరావు, పుల్లయ్య, ఉన్నారు.
ఏన్కూరు: మండల పరిధిలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. రైతులకు మినుములు చిరు సంచులను ఉచితంగా అందజేశారు. దుర్గాప్రసాద్, నాయకులు శెట్టిపల్లి వెంకటేశ్వరావు, స్వర్ణ నరేందర్, లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, తహసీల్దార్ సిహెచ్.శేషగిరిరావు, ఏడీఏ కరుణశ్రీ, ఏఓ నర్సింహారావు, ఏఈఓ బాలకృష్ణ పాల్గొన్నారు.
కారేపల్లి: మండల పరిధిలో సీసీరోడ్లు, అంగన్వాడీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే రాందాస్ నాయక్ శంకుస్థాపన చేశారు. మండల స్పెషలాఫీసర్ గంగాధర్, ఎంపీడీఓ సురేందర్, నాయకులు బాణోతు రామ్మూర్తి, సురేందర్, తిరుపతిరావు, మేదరి టోనీవీరప్రతాప్, హనీఫ్, భీముడు, హీరాలాల్, భద్రునాయక్, గడ్డం వెంకటేశ్వర్లు ఉన్నారు.
వైరారూరల్: మండలంలో సిరిపురం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం , విప్పలమడక పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. పాలడుగులో సీసీ రోడ్లను ప్రారంభించారు. శీలం వెంకటనర్సిరెడ్డి, బాబురావు, మచ్చా వెంకటేశ్వర్లు, తహసీల్దార్ కేవీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణం పూర్తిచేయాలి



ఆందోళనతో నిలిచిపోయిన వాహనాలు

ముదిగొండ: ముదిగొండ-చిరుమర్రి రహదారి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలని న్యూలక్ష్మీపురంలో గ్రామస్తులు రహదారిపై మంగళవారం ఆందోళన నిర్వహించారు. రహదారిపై వెళ్లే భారీ వాహనాలను ఆపి ఆందోళన చేపట్టారు. రహదారిపై భారీ వాహనాలు వెళ్లిన సమయంలో దుమ్ము, ధూళి లేవడంతో పాటు కంకర రాళ్లు ఎగిసి పడుతున్నాయని, చిరుమర్రి వద్ద బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోవడంతో రోజుకొక వాహనం పల్టీ కొడుతుందని ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆరు నెలలు అయినా ఎవరూ పట్టించుకోవడం లేదని, అధికారులు రహదారి నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

రాజ్యాంగ విలువలను కాపాడుదాం



కల్లూరురూరల్: మానవహారంలో ఎమ్మెల్యే రాగమయి, విద్యార్థులు తదితరులు



వైరా: అంబేడ్కర్ విగ్రహానికి నివాళి..



మధిర: ప్రతిజ్ఞ చేస్తున్న న్యాయవాదులు



సత్తుపల్లి: 15వ బెటాలియన్‌లో..

వైరా: భారత రాజ్యాంగ విలువలు కాపాడటానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్-475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కుప్పిశెట్టి సురేష్ పిలుపునిచ్చారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకోని మంగళవారం వైరాలోని పాతసెంటర్ ఏరియాలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేదర వెంకటముత్యం, కంచర్ల శ్రీకాంత్, బండి ఈశ్వరరావు, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వైరా మేరి ఇమ్మాక్యులేట్ పాఠశాలలో హెచ్‌ఎం సిస్టర్ యమునా విద్యార్థులతో ప్రతిజ్ఞలు చేయించారు.

15వ బెటాలియన్‌లో..

సత్తుపల్లి: మండలంలోని గంగారం 15వ బెటాలియన్‌లో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు కవాతు నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.

కోర్టులో న్యాయవాదులు..

మధిర: మధిర కోర్టులో న్యాయవాదులు, కోర్టు సిబ్బందితో న్యాయమూర్తి టి.కార్తీక్ రెడ్డి ప్రమాణం చేయించారు. న్యాయవాదులు బి.పుల్లారావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, సుంకు మోహనదాస్, కృష్ణారావు, గోపాల్, సుబ్రహ్మణ్యం, రమేష్, జనార్ధనరావు, రామరాజు, వెంకటరావు, ఝాన్సీ, సతీష్, శ్రీనివాస్, సునీత, సంధ్య, భద్రయ్య, సూపరింటెండెంట్ సత్యనారాయణ, శరత్, సిబ్బంది ఉన్నారు.
కల్లూరురూరల్: మండలంలోని ఎర్రబోయినపల్లి గ్రామంలో మానవహారం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే రాగమయి, ఆర్డీఓ రాజేంద్రగౌడ్, ఎంపీడీఓ దాసరి చంద్రశేఖర్, ఐసీడీఎస్ సీడీపీఓ నిర్మల జ్యోతి, విద్యార్థులు, నాయకులు పాల్గొన్నారు.
ఎర్రుపాలెం: మండలకేంద్రంలోని కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పార్టీ మండలాధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి పూలదండలు వేసి నివాళులర్పించారు. నాయకులు బండారు నరసింహారావు, మల్లెల లక్ష్మణరావు, దేవరకొండ రాజీవ్‌గాంధీ, శ్రీనివాసరావు, వెంకట నరసయ్య తదితరులున్నారు.
ఏన్కూరు: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధ్యాపకులు తప్పెట కిషోర్‌బాబు రచించి జగమంతా పండుగ గీతాన్ని ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ యం.సింహాచలం, అధ్యాపకులు ఉన్నారు.
తల్లాడ: మండలంలోని డాన్ బోస్కో పాఠశాలలో డాన్‌బోస్కో స్టాఫ్ కో ఆర్డినేటర్ సిస్టర్ కిరణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులతో రాజ్యాంగ పీఠిక ఆవశ్యకతపై ప్రతిజ్ఞ చేయించారు.
కారేపల్లి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ ఎన్.విజయకుమారి, విద్యార్థులు, సిబ్బంది ఉన్నారు. అదేవిధంగా స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో విద్యార్థులు మానవహారాన్ని నిర్మించి, ప్రతిజ్ఞ చేశారు. అనంతరం విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఎస్‌ఓ ఝాన్సీసౌజన్య, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సీహెచ్ ఝాన్సీ, షాహీన్ సుల్తానా, స్వాతి, కవిత, అన్నపూర్ణ పాల్గొన్నారు.
పెనుబల్లి : మండల పరిధిలోని టేకులపల్లి మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు పలు అంశాల్లో పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ జె.రూపస్ , వైస్ ప్రిన్సిపాల్ ఎం.రాంప్రసాద్, అధ్యాపకులు రాంబాబు, నాగమణి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.